క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కడెం: మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామ సమీపంలో ఏర్పాటు చేయనున్న పునరావస కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలు అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి కోసం ఈ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ సతీశ్, పీఆర్ ఈఈ శంకరయ్య, ఏఈ లవకుమార్, జీవన్‌రెడ్డి, ఇందూర్, జగన్, శ్యాం, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు వినియోగించుకోవాలి



బీమా చేయిస్తున్న పోస్టల్ అధికారులు

కుంటాల : పోస్టల్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని భైంసా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుష్మిత బెనర్జీ పేర్కొన్నారు. కుంటాలలో శుక్రవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం ఖాతాదారులతో బీమా చేయించారు. తపాలా జీవిత బీమా, ఇండియా పోస్టాఫీస్ పేమెంట్ బ్యాంకు, సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, అటల్ పెన్షన్ యోజన, తదితర పథకాలను వివరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ నర్సారెడ్డి, సిబ్బంది నాగభూషణం, నరేశ్, అఖిల్‌రెడ్డి, జాదవ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు పూజలు



బోనంతో వెళ్తున్న భక్తులు

తానూరు: మండలంలోని కోలూరులో శుక్రవారం భక్తులు గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగా గ్రామంలోని ఆయా వీధుల నుంచి భక్తులు బోనాలతో మహాలక్ష్మి, పోచ్చమ్మ ఆలయాలకు చేరుకున్నారు. గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. గ్రామకమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నేతకాని సమ్మేళనం విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కడెం: రామగుండం ఎన్‌టీపీసీలోని లక్ష్మీనర్సింహగార్డెన్‌లో ఈనెల 22న జరిగే నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శుక్రవారం సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా నేతకాని ఎంపీ, ఎమ్మెల్యేలతోపాటు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్, నాయకులు లింగన్న, గంగాధర్, నర్సయ్య, నాగేశ్, రాజేందర్ ఉన్నారు.

నీటి వృథా అరికట్టాలి



వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

ముధోల్: నీరువున్నదే కొంచెం.. నీటిని వృథా చేయకండి అనే ప్రాజెక్టులో భాగంగా నీటి వృథాలను అరికట్టాలని కోరుతూ ముధోల్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు శుక్రవారం జూనియల్ అసిస్టెంట్ అనూషకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీలోని పలు వీధుల్లో నీరు వృథాగా పోతుందని, దీన్ని అరికట్టాలని కోరారు.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ ఫౌజియాబేగం భర్త షబ్బీర్‌పాషా న్యాయపట్టా పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం సన్మానించారు. సుభాష్‌నగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎస్ఎంసీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఎస్ఎంసీ చైర్మన్ అబ్దుల్ రహీం, నాయకులు సయ్యద్ మహమూద్, నస్రుల్లా ఖాన్, సాదిక్, సల్మాన్ తదితరులు ఉన్నారు.

వేధిస్తున్న కూలీల కొరత

- లోకేశ్వరం మండలంలో పెరిగిన వరి విస్తీర్ణం
- ఊపందుకున్న నాట్లు
- కూలీలు దొరకక రైతుల ఇక్కట్లు



లోకేశ్వరంలో వరినాట్లు వేస్తున్న కూలీలు

లోకేశ్వరం: ప్రస్తుత సీజన్‌లో వరినాట్లు ఊపందుకోవడంతో రైతులను కూలీల కొరత వేధిస్తోంది. వర్షాలు విస్తారంగా కురవడంతో ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి విస్తీర్ణం పెరిగింది. రైతులు ఇతర పంటలకు బదులు వరి సాగు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. లోకేశ్వరం మండలంలో చెరువులు, కుంటలు, ఎత్తిపోతల పథకం, బోరుబావుల వద్ద వరి పంటలు సాగు చేస్తున్నారు. రైతులందరూ ఒకేసారి నాట్లు వేయడంతో కూలీల కొరత అధికంగా ఉంది. దీంతో రైతులు కూలీల కోసం అడ్వాన్సు చెల్లించి వారం నుంచి పది రోజుల వరకు వారి కోసం వేచి చూస్తున్నారు.

పెరిగిన కూలీ రేట్లు

గత సంవత్సరం పోలిస్తే కూలీ రేట్లు పెరిగాయి. దీంతో రైతులపై వ్యయాలు అధికమయ్యాయి. ఎకరాకు సుమారు 10 నుంచి 12 మంది ఆడ కూలీలు అవసరం. రైతులు ఒక్కొక్కరికి రూ.350 నుంచి రూ.450 వరకు, మగవారికి రూ.500 నుంచి 600 వరకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉన్న కూలీలు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని సీహెచ్ కొండూర్, నాళేశ్వర్, ఉమ్మెడ, ఖాద్గుణ, అన్నారం, నందిపేట్, తల్వేద, ఆయిలాపూర్, కొత్తుర్, సీమ్‌రాజ్‌పల్లి గ్రామాలు వెళ్తున్నారు. రైతులు అడ్వాన్సులు చెల్లించి వేచి చూస్తున్నారు.

కూలీల కొరత ఉంది



వరినాట్లు వేయడానికి కూలీల కొరత ఉంది. అధిక డబ్బులు చెల్లిస్తామన్నా కూలీలు దొరకడం లేదు. పది రోజుల ముందు అడ్వాన్సులు చెల్లించి వారి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. దీంతో నాట్లు ఆలస్యమయ్యేలా ఉంది.
– రాజేశ్వర్, వట్టోలి

ఇతర జిల్లా వారితో..



స్థానికంగా కూలీల కొరత ఉండడంతో ప్రస్తుతం ఇతర మండలాలు, జిల్లాలకు చెందిన కూలీపై ఆధారపడుతున్నాం. తూకం వేసినప్పటి నుంచి నాట్లు వేసే వరకు అన్ని పనులు వారు చేసుకుంటున్నారు.
– ముత్యం, కన్కపూర్

మహారాష్ట్ర కూలీలు

కొన్నిచోట్ల బీహార్, నల్గొండ, నాందేడ్ జిల్లాలకు చెందిన కూలీలతో నాట్లు వేస్తున్నారు. ప్రస్తుతం గడ్చాంద గ్రామాల్లో నల్గొండ కూలీలు, పుస్పూర్‌లో మహారాష్ట్ర కూలీలు వరినాట్లు వేయడానికి వచ్చారు. ఎకరాకు 12 మంది గ్రూప్‌గా ఏర్పడి రూ.5200కు చొప్పున గుత్త నాట్లు వేస్తున్నారు. స్థానికంగా ఉన్న కూలీలకు డిమాండ్ అధికంగా ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో వరినాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.

ముగిసిన కబడ్డీ టోర్నమెంట్



బహుమతి అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని ఎల్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో బీజేవైఎం నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. పోటీల్లో రాణించి ప్రథమ బహుమతి పొందిన పెంబి మండలం రాయదారి టీంకు రూ.10 వేల బహుమతితోపాటు షీల్డ్, రెండో బహుమతి సాధించిన గోసంపల్లె టీంనకు రూ. 5వేలతోపాటు షీల్డ్‌లను బీజేపీ నాయకులు అందజేశారు. బీజేపీ గోదావరి, కృష్ణ జలాల కమిటీ కన్వీనర్ రాంనాథ్, బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి భూమయ్య, పార్టీ జిల్లా ఇన్‌చార్జి మ్యానం మహేష్, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి, నాయకులు అర్జున్, ఉపేందర్, కీర్తి మనోజ్, టేకు ప్రకాశ్, సంతోశ్, ఆనంద్, గిరి, మహేందర్, గోపాల్‌రెడ్డి, రాము, రాజేందర్, రమేశ్, సునీల్, సాయి, ప్రశాంత్, శేఖర్, రాజుయాదవ్, కోల రాము ఉన్నారు.



రోడ్డు పూర్తయ్యేదెప్పుడు ?

భైంసారూరల్: మండలంలోని బడ్‌గాం గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలియక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలల క్రితం రోడ్డుపై కంకరవేసి వదిలేశారు. అప్పటి నుంచి వాహనదారులు, పాదాచారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు

- బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల రాంనాథ్



కమల్‌కోట్‌లో మాట్లాడుతున్న రావుల రాంనాథ్

మామడ: ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్‌ఎస్‌కు రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. మండలంలోని కమల్‌కోట్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బూత్‌కమిటీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో బీఆర్‌ఎస్ నాయకులు డీ1 పట్టాల పేరుతో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. జిల్లా కార్యదర్శి శ్రావణ్‌రెడ్డి, నాయకులు శ్రావణ్, లింగారెడ్డి, రాములు, శ్రీనివాస్, రాజు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కమల్‌కోట్ గ్రామానికి చెందిన ద్యాగల భూషన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా రావుల రాంనాథ్ పరామర్శించారు.

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న సురేశ్

దస్తురాబాద్ గ్రామ పంచాయతీల కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా ప్రభుత్వం అందజేయకపోవడంతో కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు ప్రతినెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు రాజేందర్, నర్సయ్య, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వ్యాసరచన పోటీలు



ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్



సాకెరలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జ్యోతి



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

సర్సాపూర్(జి): ఈనెల 24న జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు బేటీ బచావో బేటీ పడావోపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు వారితో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. బాలికలు బాగా చదివి అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ మండల అధ్యక్షురాలు గంగామణి, అంగన్‌వాడీ టీచర్లు గంగవ్వ, అరుణ, ప్రేమల, సునీత, సులోచన, అనీస్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో బాలికలతోపాటు వారి తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవిక, తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సోన్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి పేర్కొన్నారు. సోన్ మండలంలోని సాకెర గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బేటి బచావో–బేటి పడావో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్ దయసాగర తదితరులు పాల్గొన్నారు.

రేపు బధిరుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

నిర్మల్‌చైన్‌గేట్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వినికిడి లోపం గల (బధిరులు) ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 22 ఆదివారం టీఎన్జీవో సంఘ భవనంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి దేవయ్య ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వినికిడి లోపం ఉన్న ఉద్యోగులు ఉదయం 11గంటల వరకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కుంటాల : ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంబకంటి సతీశ్‌కుమార్, ఈరవత్రి నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఉన్నత, ఆదర్శ పాఠశాలలో 2023 పీఆర్టీయూ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర బాధ్యులు సక్కరపు గజేందర్, వెంకట్‌రావు, సోమేశ్వర్, జమీల్, వెంకట్‌రావు, మండల బాధ్యులు గంగాధర్, బీమన్న, ప్రిన్సిపాళ్లు గజపెల్లి నర్సయ్య, శ్రీనివాస్‌ప్రసాద్, గంగాధర్, సలేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



మందు అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్



ఆలూరులో పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో, ఆర్డీవో

ఖానాపూర్: మండలంలోని అడవిసారంగాపూర్ గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా శస్త్రచికిత్స చేసి మందులు అందిస్తారని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే నివాసంలో పలువురు ఎంఐఎం నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం నేతకాని మహాఆత్మీయ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మోహిద్, అంకం రాజేందర్, ఖలీల్, లింగు, పుప్పాల శంకర్, రాజగంగన్న, వాల్‌సింగ్, వెంకటప్పయ్య, మెహరాజ్, షోయబ్, షర్జీల్, మల్లేశ్, శ్రీనివాస్, రహీం, నారాయణ, తదితరులు ఉన్నారు.

కంటివెలుగును పరిశీలించిన జెడ్పీ సీఈవో

సారంగపూర్: మండల కేంద్రమైన సారంగపూర్ తోపాటు ఆలూరు గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్పీ సీఈవో సుధీర్, ఆర్డీవో స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలూరులో కంటి అద్దాలను పరిశీలించడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు కల్పించే సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సీఈవో సుధీర్ మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు పతాని రాధ, ఆలూరు సర్పంచ్ దండు రాధ, సారంగపూర్ సర్పంచ్ సుజాత, ఎంపీడీవో సరోజ, ఎంపీవో తిరుపతిరెడ్డి, స్థానిక వైద్యాధికారి సుభాష్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని బిలోలి, బాగాపూర్ గ్రామాల్లో శుక్రవారం కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 120 వైద్యసిబ్బంది మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యుడు రాకేశ్, సర్పంచ్ సవిత, వైద్య తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్ష్మణచాంద: సోన్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ మరమ్మతులో భాగంగా సోన్ మండల కేంద్రంతోపాటు జాఫ్రాపూర్, సిద్దిలకుంట, పాక్‌పట్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పార్‌పెల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

లక్ష్మణచాంద మండలంలోని పార్‌పెల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

నిర్మల్‌చైన్‌గేట్: ఆదర్శనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ మరమ్మతు దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ డి వెంకటపతి రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదర్శనగర్, రాంనగర్, భాగ్యనగర్, సిద్దాపూర్, సోఫీనగర్, ఈద్గాం కాలనీలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

వరి పంటలు పరిశీలన



రైతుకు సూచనలు చేస్తున్న ఏఈవో అంబాజీ

లక్ష్మణచాంద: సోన్ మండలంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను ఏఈవో అంబాజీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. యాసంగి సీజన్‌లో వరిలో జింక్ లోపం వల్ల మొక్కలు కుంగడం, ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతాయన్నారు. మొగి పురుగు ఆశిస్తే మొక్కలు చనిపోతాయన్నారు. జింక్ లోపం నివారణకు రైతులు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. మొగి పురుగు నివారణకు క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. జింక్ మందు ద్రావణాన్ని ఇతర మందులతో కలిపి పిచికారి చేయవద్దన్నారు.

'హాత్ సే హాత్ జోడో'ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ముత్యంరెడ్డి

కడెం: రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఈనెల26 నుంచి హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. హాత్ సే హాత్ జోడోను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ నాయకులు భరత్‌చౌహాన్, చారులత, సతీశ్‌రెడ్డి, చంద్రయ్య, జునైద్, ఇమామసుల్లా, వాజీద్ ఉన్నారు.

కూరగాయల ధరలు

రైతు బజార్లలో	కిలో(రూ.లో)
టమాట	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	50
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

సినిమాలు

తిరుమల: వీర సింహారెడ్డి
నారాయణ: వారసుడు
వెంకటేష్: వాల్తేరు వీరయ్య

– నిర్మల్‌టౌన్



విద్యార్థులకు ఆటల పోటీలు



ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి హెచ్ఎం మాధవ్‌రావ్

తానూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్వి జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం మాధవ్‌రావ్ క్రీడాకారులకు పరిచేయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు చదవుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు రమేశ్, సుదర్శన్, ధర్మాజీ చందనే, నర్సయ్య, గంగారాణి తదితరులు ఉన్నారు.

మైనార్టీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఖానాపూర్: జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని దారుల్ ఉలూం నిర్వాహకుడు మౌలానా రైస్ కోరారు. పట్టణంలోని దారుల్ ఉలూం పాఠశాలలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కళాశాలలో ఎంపీసీ విభాగంలో 40, బైపీసీలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 7207998970లో సంప్రదించాలని సూచించారు.